# పిల్లల అభివృద్ధి మైలురాళ్లు-మొదటి మూడు సంవత్సరాలో

## అభివృద్ధి మైలురాళ్లు



- ఒక పిల్లవాడి అభివృద్ధిని అభివృద్ధి మైలురాళ్ల ద్వారా అంచనా వేస్తారు.
- అభివృద్ధి మైలురాళ్లు అనేవి పిల్లల్లో కనిపించే చిహ్నాలు. పిల్లలు ఎదిగి, అభివృద్ధి చెందుతున్న కొద్దీ వారి పురోగతి గురించి మనకు చెబుతాయి.
- ఆమె/అతని వేగాన్ని బట్టి ప్రతీ పిల్లవాడు మైలురాయి చేరుకుంటాడు.
- ఈ మైలురాళ్లు పూర్తిగా నిర్ణయించబడలేదు. కానీ సాధారణంగా చాలామంది పిల్లలు అదే రకమైన వయస్సులో వాటిని చేరుకుంటారు.
- ఒక పిల్లవాడి మైలురాయి చేరుకోవడంలో 2-3 నెలల ఆలస్యం కనిపిస్తే వైద్యుల సలహా/అభివృద్ధి అంచనా మరియు ప్రేరేపణ అవసరం.






## అభివృద్ధి మైలురాళ్లకు సిఫారసులు









| వయస్సు | మీరు ఏమి చేయగలరు | పిల్లలు ఏమి చేయగలరు |
|---|---|---|
| **0-3** నెలలు | * మీ పిల్లల్ని చూసి నవ్వండి, వారి కళ్లల్లోకి చూడండి, వారితో మాట్లాడండి.<br>* చూడటానికి, కదలటానికి, వినటానికి, భావించటానికి వాళ్లకి మార్గాలు కల్పించండి. | * ప్రతిస్పందనగా నవ్వగలరు<br>* రిబ్బన్ బోని అనుసరించగలరు<br>* శబ్దాలు చేయటం ఆరంభించగలరు. |
| **3-6** నెలలు | * మీ పిల్లవాడు చూడటానికి మరియు వాటి దగ్గరకు వచ్చుటకు రంగు రంగుల వస్తువుల్ని ఇవ్వండి.<br>* మీ పిల్లవాడితో మాట్లాడండి మరియు ప్రతిస్పందించండి. సైగలు మరియు మాటలతో సంభాషణ చేయండి. | * తలని పైకి నిటారుగా పెట్టినప్పుడు స్థిరంగా ఉంచగలరు.<br>* ఎవరిదైనా స్వరం విని తల తిప్పుతారు.<br>* వస్తువుల్ని అందుకోవటానికి ప్రయత్నిస్తారు. |
| సుమారుగా **9** నెలలు | * సురక్షితంగా ఉండే వస్తువుల్ని మరియు శబ్దం కలిగించే వస్తువుల్ని మీ పిల్లవాడికి ఇవ్వండి.<br>* దాగుడుమూతలాట వంటి ఆటల్ని ఆడండి.<br>* వస్తువులు మరియు ప్రజల పేర్లని పిల్లవాడికి చెప్పండి. | * పడుకున్న భంగిమ నుంచి కూర్చోగలరు<br>* బొటనవేలు, చూపుడు వేలితో వస్తువుల్ని తీసుకుంటారు<br>* ఆధారం లేకుండా కూర్చోగలరు |
| సుమారుగా **1** ఏడాది | | * ఆధారం లేకుండా చక్కగా నిలబడగలరు<br>* చేయి ఊపుతారు<br>* అమ్మ/నాన్న పలుకగలరు |
| సుమారుగా **1½** సంవత్సరాలు | * ఒక దానిపై మరొక దాన్ని పెట్టడం మరియు కంటైనర్లో పెట్టి తిరిగి బయటకు తీసే వస్తువుల్ని మీ పిల్లవాడికి ఇవ్వండి.<br>* మీ పిల్లవాడ్ని సులభంగా ఉండే ప్రశ్నలు అడగండి. మాట్లాడే ప్రయత్నానికి ప్రతిస్పందించండి. | * కావాలని వ్యక్తం చేయగలరు<br>* ఒక కప్పులో 3 గులక రాళ్లు వేయగలరు.<br>* చక్కగా నడవగలరు. |
| సుమారుగా **2** సంవత్సరాలు | | * సహాయంతో ఒక కాలు మీద నిలబడగలరు.<br>* మరొక పదాన్ని చెప్పగలరు.<br>* ఇంటి పనిని అనుకరించగలరు |
| సుమారుగా **2½** సంవత్సరాలు | * మీ పిల్లవాడు వస్తువుల్ని లెక్కించి, పోల్చటంలో సహాయపడండి; మీ పిల్లవాడి కోసం సాధారణమైన బొమ్మలు చేయండి.<br>* మీ ప్రశ్నలకు ప్రతిస్పందించి, మాట్లాడేలా చేయండి. కథలు వినిపించండి, పాటలు పాడండి, ఆటలు ఆడండి. | * 4 శరీర భాగాల్ని చూపించగలరు<br>* కొంచెం చెల్లాచెదురు చేస్తూ తినగలరు<br>* ఒక రంగు పేరుని సరిగ్గా చెప్పగలరు. |
| సుమారుగా **3** సంవత్సరాలు | | * తిన్నగా గీసిన గీతని కాపీ చేసి గీయగలరు.<br>* ఆమె అంతట ఆమె చేతులు శుభ్రం చేసుకోగలదు.<br>* 4 వస్తువుల్లో 3 వస్తువుల పేర్లు చెప్పగలదు. |